# సత్యవాక్కు

పోస్టు బాక్స్ - 80, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ - 533 001.

ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547

ఎడిటర్ : జాషువా గూటం

క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు

సంపుటి - 44 మే - 2023 సంచిక - 9

## క్రీస్తుకు నమ్మకముగా యుండుట - 1
## (Faith in Christ)

మానవ జీవితములో విశ్వాసము ఒక అతి ప్రాముఖ్య భాగమైయున్నది. మానవులు దేవునికిష్టులుగా యుండవలెనంటే విశ్వాసము అత్యవసరము. దేవునివాక్యము ఇట్లనుచున్నది. విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము: దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడటనియు తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6). దైవప్రేరిత సత్యవాక్యమునుబట్టి దేవునికిష్టుడుగా యుండుటకు ఆయన నుండి ఫలమును లేక ఆశీర్వాదములను పొందుటకు ఆయనను వెదకి కనుగొనుటకు ఒకడు విశ్వాసము కలిగియుండవలెనని మనము గ్రహించుకొనగలము. అంతేకాకుండా ప్రభువు వలన దీవించబడవలెనంటే దేవుని కుమారుని యందు విశ్వాసము కలిగియుండుట అత్యవసరము. “నేను ఆయనననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములలోనే మరణింతురని”యేసు చెప్పెను. (యోహాను 8:24).

క్రీస్తునందు విశ్వాసముంచుట అంటే యేమిటి? అవిశ్వాసము వలన

కలుగు పర్యవసానములు నిత్యమైనవి గనుక మనము క్రీస్తునందలి విశ్వాసము యొక్క నిజతత్వమును పఠించి తెలుసుకొనుట ఎంతో మంచిది. విశ్వాసము హృదయ సంబంధమైన క్రియయని చెప్పుట సత్యమే. నీతి కలుగునట్లు ఒకడు హృదయములో విశ్వసించును అని వ్రాయబడియున్నది. (రోమా 10:9,10). అయినను కూడ విశ్వాస ఫలములు బయటకు కనబరచవచ్చును. "క్రియలు లేకుండ నీ విశ్వాసము నాకు కనుపరచుము" అని యాకోబు 2:18లో వ్రాయబడి యున్నది. నీ విశ్వాసమును నాకు కనపరచుము నేను నా క్రియలచేత నా విశ్వాసము నీకు కనబరతునని" యాకోబు 2:18లో వ్రాయబడియున్నది. నా విశ్వాసమును నీకు కనబరుతునను మాటలను మీరు గమనించగోర్తాను.

దేవునికిష్టునిగా యుండగోరుచున్న యెడల ఒకడు దేవుని యందు తప్పక విశ్వాసముంచవలెను. క్రీస్తు నందు రక్షింపబడవలెనంటే యేసు క్రీస్తు నందు విశ్వాసము అవసరము. అందువలన క్రీస్తునందు విశ్వాసముంచుట యనగా యేమిటో తెలుసుకొనుట చాలా అవసరము మనలో విశ్వాసమును జనింపజేయు శక్తిగల దేవుని వాక్యము క్రీస్తునందలి విశ్వాసమును గూర్చిన నిజ లక్షణములను మనకు తెలియజేయుచున్నది. క్రీస్తునందు విశ్వాసముంచుట యనగా యేమిటో దేవుని వాక్యము నుండి మనము తెలుసుకొందుము. 1 పేతు. మొదటి అధ్యాయములో క్రీస్తునందలి విశ్వాసము యొక్క నాలుగు లక్షణములు మనకు కనబడుచున్నవి.

మొదటిగా క్రీస్తునందు నిజముగా విశ్వసించువాడు ఆయన నిత్య ఉనికియందు విశ్వాసము కలిగినవాడై యుండును. పాత నిబంధన ప్రవక్తలు క్రీస్తు విషయమైన శ్రమలను గూర్చియు వాటి తరువాత కలుగబోవు మహిమలను గూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునప్పుడు వారిలో క్రీస్తు ఆత్మ యుండెనని అ.పొ. పేతురు మనకు తెలియజేయుచున్నాడు (1పేతు. 1:11). ప్రభువైన యేసుక్రీస్తు యొక్క నిత్యత్వము నందు విశ్వాసము

లేనివాడు ఆయనయందు విశ్వాస ముంచుట అవసరము : ఆది నుండి యు ఏ వాక్యమైతే దేవుడైయుండెనో ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను. ఆయన ఆదినుండియు సర్వశక్తి గల దేవుడై యుండెను (యోహాను 1:14). కన్య మరియ గర్భములో ఆయన జనింపబడక ముందు ఆయన ఉనికిని కలిగి యుండలేదనియు ఆయన కన్యకు జన్మించలేదనియు అనుకొనువాడు అపరిపూర్ణ విశ్వాసము కలిగియు న్నాడు. రక్షకుడను పదము యేసుకు ఒక బిరుదుగా ఈయబడెనని కొం దరు తలంచెదరు. యేసు అను పద మునకు రక్షకుడని అర్థము నిజమే గాని మత్తయి ఇట్లు వ్రాసెను: "ఆయ నకు ఇమ్మానుయేలను పేరు పెట్టు దురు..... ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము" (మత్త. 1:21,23).

యేసుక్రీస్తు మనుష్యరూపము ధరించక ముందు దేవుని స్వరూపము కలవాడై యుండెనని అపొ.పౌలు మనకు తెలియజేయుచున్నాడు (ఫిలి. 2:5,8). దేవుని స్వరూపము కల వాడనుటలో ఆయన దేవుని యొక్క సర్వలక్షణములను కలిగి యుండెనని యర్థము. యేసుక్రీస్తు దేవుని స్వరూ పము కలిగినవాడైయుండి మను ష్యుల పోలికగా పుట్టి మానవ స్వరూ పమును ధరించుకొనెను. యేసు ప్రభువు మానవత్వమును ధరించు కొనెను. యేసుప్రభువు మానవత్వ మును ధరించుకొనినను, దైవత్వ మును కలిగినవాడైయుండెను. యేసు క్రీస్తు కేవలము మానవుడే యనియు ఆయన ప్రఖ్యాతిగాంచిన మత నాయ కుడనియు నమ్ముచు ఆయన నిత్యము నుండి యున్న సర్వశక్తిగల దేవుడని నిరాకరించువాని విశ్వాసము సరియై నది కాదు.

రెండవదిగా క్రీస్తు నందు విశ్వాస ముంచువాడు మానవుల రక్షణార్థ మైన ఆయన మరణము నందు విశ్వా సముంచవలెను. క్రీస్తు యొక్క శ్రమ లను గూర్చి ప్రవక్తలు ముందుగానే సాక్ష్యమిచ్చిరి. (1 పేతురు 1:11). క్రీస్తు మరణమును గూర్చి ప్రవచిం చిన వారిలో యెషయా ఒకడు మన

నిమిత్తము లేక మనకు బదులుగా ఆయన మరణించునని యెషయా ప్రవచించెను: "మన యతిక్రమ క్రియ లనుబట్టి అతడు గాయపరచబడెను. మన దోషములనుబట్టి నలుగగొట్ట బడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీదపడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది" (యెషయా 53:5). ఆనాటి మత గురువులతో కలసి సహజీవ నము చేసే విధానమును ఎరుగక యేసు మరణించలేదు గాని ఆయన దేవుని సంకల్పము చొప్పున నీ యొక్కయు నా యొక్కయు పాపముల విషయమై మరణించెను. మన సమా ధానార్థమైన శిక్ష ఆయన మీదపడెను అని యెషయా ప్రవచించెను. అంటే మానవులు చేసిన పాపములను బట్టి దేవుని న్యాయ తీర్పు ప్రకారము పాపపు శిక్షను మానవులే అనుభ వించవలసి వచ్చినప్పుడు మానవు లకు బదులుగా క్రీస్తు ఆ శిక్షను అను భవించి దేవునికి మానవులకును సమాధానార్థ బలియాయెను. ఈ విష యమును గూర్చి క్రొత్త నిబంధన లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిజెందెను అని విపులముగా చెప్పుచున్నది (1 కొరింథీ 15:1-3). "దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తమువలన మనకు విమోచనము అనగా మన అపరాధ ములకు క్షమాపణ మనకు కలిగియు న్నది" యని అపొ. పౌలు చెప్పుచు న్నాడు (ఎఫెసీ 1:7; కొలస్సీ 1:14). క్రీస్తు రక్తమువలన కలుగు విమోచ నను రక్షణను పరిశుద్ధతను నిరాక రించువారు నిజానికి దేవుని కుమా రునే నిరాకరించుదురు. అట్టివారు క్రీస్తునందు మాకు కూడ నమ్మిక కల దని చెప్పుకొనుట యుక్తము కాదు.

మూడవదిగా, క్రీస్తునందు విశ్వాస ముంచువాడు యేసుక్రీస్తు యొక్క పునరు త్థానము యదార్థమని అంగీక రించవలెను. క్రీస్తు పునరుత్థానమున కొక సాక్షియైన పేతురు ఇట్లనెను: మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రి యైన దేవుడు స్తుతింపబడును గాక. మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీ

క్షణ మనకు కలుగునట్లు.. ఆయన తన విశేష కనికరము చొప్పున మన లను మరల జన్మింపజేసెను" (1 పేతురు 1:3). యేసు క్రీస్తు యొక్క పునరుత్థానము ఒక చారిత్రాత్మక వాస్తవము. మానవుడు దానినంగీక రించినను అంగీకరించకపోయినను అది యదార్థము చరిత్రలో ఒకానొక దినమందు యేసుక్రీస్తు నిజముగా మృతులలో నుండి లేచెను.

యేసుక్రీస్తు యొక్క పునరుత్థానము యొక్క ప్రాముఖ్యతను మనము గమ నించవలెను. అపొస్తలుల కార్యముల గ్రంథములో రికార్డు చేయబడిన ప్రసంగములలో ఆత్మ ప్రేరితులైన బోధకులు క్రీస్తుయొక్క పునరుత్థాన ము కిచ్చిన ప్రాముఖ్యతను మనము చూడగలము. మృతులలో నుండి లేచుట ద్వారా క్రీస్తు దేవుని కుమారు డుగా మహిమా ప్రభావములతో నిరూపించబడెను (రోమా 1:4). యేసుక్రీస్తు పునరుత్థానము నందు విశ్వాసముంచుటకు మనకుగల ఆధా రములేవి? దానిని గూర్చి సాక్ష్య మిచ్చినవారి సాక్ష్యము నమ్మదగినది! క్రీస్తు మృతులలో నుండి లేచెనని అపొ.పౌలు సాక్ష్యమిస్తూ పునరుత్థా నుడైన క్రీస్తును పేతురు మిగిలిన అపొస్తలులు మరియు 500 మంది కంటె పైగాయున్న శిష్యులు చూచిరని అతడు చెప్పెను (1 కొరి. 15:3-8).

యేసుక్రీస్తు మృతులలో నుండి లేచెనని నమ్ముచున్నావా? అట్లయితే ఎందుకు నమ్ముచున్నావు? నమ్మ దగిన మనుష్యులు పునరుత్థానుడైన క్రీస్తును గూర్చి యిచ్చిన సాక్ష్యమును నీవు నమ్ముట వలనే కదా? ఈ సాక్షులు వారి సాక్ష్యము నిమిత్తము తమ ప్రాణములనైనా కోల్పోయిరి గాని తమ సాక్ష్యమును మాత్రము మార్చలేదు. క్రీస్తు గనుక మృతులలో నుండి లేపబడని యెడల క్రైస్తవ్యము సువార్త ప్రకటన వ్యర్థము. పాప క్షమాపణ అంటూ లేనేలేదు మరియు అపొస్తలులందరు అబద్ధ సాక్షులగు దురు (1 కొరింథీ 15:13-18).

అయితే దేవునికి స్తుతికలుగును గాక! యేసుక్రీస్తు మృతులలో నుండి లేచి మరణమునకు లోనైన మానవు

లకు పునరుత్థానమును, పరలోక నిరీక్షణను అనుగ్రహించెను. ఆయన పునరుత్థానుడైన తరువాత తన శిష్యులకిట్లు ఆజ్ఞాపించెను మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందువారు రక్షింపబడుదురు: నమ్మనొల్లనివానికి శిక్ష విధించబడును (మార్కు 16:15,16). నీవు యేసుక్రీస్తు నందు విశ్వాసివా? అయితే బాప్తిస్మము పొంది ఆయన సువార్తకు ఈనాడే లోబడుదుము!

## సువార్త యొక్క వాస్తవములు
## (The Facts of The Gospel)

యేసుక్రీస్తు చనిపోయెనని సమాధి చేయబడెనని మూడవ దినమున సమాధి నుండి సజీవునిగా తిరిగి లేచెనని లేఖనములు విపులంగా బోధించుచున్నవి. యేసు యొక్క కథనములో ఈ సంఘటనలు సువార్త యొక్క వాస్తవములు యని పిలువబడుచున్నవి. కొరింథులోనున్న సహోదరులకు వ్రాయుచు పౌలు ఈ వాస్తవములను పేర్కొన్నాడు. “మరియు సహోదరులారా నేను ప్రకటించిన సువార్తను మీకు తెలియజేయుచున్నాను. మీరు దానిని అంగీకరించి తిరి దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించి యున్నానో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న యెడల ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారై యుందురు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనిన లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిబొందెను. సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను (1 కొరింథీ 15:1–4). ఇంకొక మాటలో క్రీస్తు సువార్త ఈ వాస్తవములపై ఆధారపడియున్నది.

ఇప్పుడు ఈ వాస్తవములను ఒక్కొక్క దానిని పరిశీలింతుము.

**1. క్రీస్తు యొక్క మరణము :** క్రీస్తు చనిపోయెనని బైబిలు పదే పదే చెప్పు చున్నది. అయితే ఇందు విషయమై దేవుని వాక్యమునే విందము. "యేసు క్రీస్తునకు కలిగిన ఈ మనస్సు మీరు ను కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి దేవునితో సమానంగా యుండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచు కొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించు కొని తన్నుతానే రిక్తునిగా చేసుకొనెను మరియు ఆయన ఆకారము నందు మనుషుడుగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువ మర ణము పొందునంతగా విధేయత చూపిన వాడై తన్ను తాను తగ్గించు కొనెను (ఫిలిప్పీ 2:5-8). దేవుని కృపవలన ఆయన ప్రతీ మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు దూతల కంటే కొంచెము తక్కువ వాడుగా చేయబడి యేసు మరణము పొందినందున మహిమా ప్రభావము లతో కిరీటము ధరించినవానిగా ఆయనను చూచుచున్నాము (హెబ్రీ 2:9).

క్రీస్తు ఎవరి కోసం చనిపోయెను? ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించెనని లేఖనము చెప్పుచున్నది. ఆయన పాపుల కొరకు చనిపోయెనని లేఖనములు చెప్పు చున్నవి. "దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్ల నగా మనమింకను పాపులమై ఉండ గానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" రోమా 5:8. అయితే ఆయన పాపుల కొరకు ఎందుకు చనిపోయారు? రక్ష ణను నిరీక్షణను అనుగ్రహించుట కొరకు చనిపోయెను. ఆయన మను ష్యులందరూ రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానమును కలిగి ఉండవలెనని యిచ్ఛ యించుచు న్నాడు. (1 తిమోతి 2:4) "కొందరు ఆలస్యం యని ఎంచుకొనునట్లు ప్రభువు తన వాగ్ధానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదు గాని

ఎవడునూ నశింపవలెనని యిచ్ఛ యింపక అందరూ మారుమనస్సు పొందవలెనని కోరుచు మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు. (2 పేతురు 3:9).

అనగా నీ కొరకు నా కొరకు ఎవరో ఒకరు చనిపోయారు. దీనిని గూర్చి ఆలోచించుము. మనము పాపులమైనను దేవుని శత్రువులమై నను ఆయన కృపను దయను పొంద అనర్హులమైనను క్రీస్తు పరమును వీడి మనము రక్షింపబడునట్లు సిలువపై మరణించారు. (రోమా 5:6-7). ఎంత ఆశ్చర్యమో! ఆయన నిన్న నేడు రేపు వుండు వారందరికి కొరకు చని పోయారు. ఆయనకు మనం ఎంత కృతజ్ఞత కలిగియుండి విధేయత చూపాలో!

**2. క్రీస్తు సమాధి చేయబడెను :** "యేసుక్రీస్తు సిలువపై మరణించిన తరువాత యేసు శిష్యుడుగాయున్న అరిమతయి యోసేపు అను ధనవం తుడు సాయంకాలమైనప్పుడు పిలాతు వద్దకు వెళ్లి యేసు దేహమును తన కిమ్మని అడుగగా పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను. యోసేపు ఆ దేహమును తీసుకొని శుభ్రమైన నార బట్టతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమా ధిలో దానిని ఉంచి సమాధి ద్వారము నకు పెద్ద రాయి పొర్లించి వెళ్ళిపో యెను. మగ్దలేనే మరియయు వేరొక మరియయు అక్కడనే సమాధికి ఎదురుగా కూర్చుండిరి" (మత్తయి 27:57-61).

ప్రభుయొక్క సమాధి విషయంలో అసాధారణమైన సంగతియేది లేదు. ప్రతిరోజు మనుషులు చనిపోతారు పాతి పెట్టబడతారు. అయితే తాను చనిపోయి సమాధి చేయబడిన మూడో దినమందు తిరిగి లేచెదనని ప్రభువు వాగ్దానము చేశారు. "ఈ దేవాలయ మును పడగొట్టుడి మూడు దినము లలో దాని లేపుదునని" ఆయన చెప్పారు (యోహాను 2:19). ఆ సమయమందు వారాయనమాటలను గ్రహించుకోలేదు, నిజమే. అయితే ఆయన సమాధి చేయబడిన తరువాత

యేమి జరిగింది? ఆయన శిష్యులు నిశ్చేష్టులై ఎటూ తోచకయుండిరి. అప్పుడేమి జరిగింది? తాను వాగ్దానము చేసిన రీతిగా యేసు మృతులలోనుండి సజీవునిగా తిరిగిలేచారు!

**3. క్రీస్తు యొక్క పునరుత్థానము:** క్రీస్తు చనిపోయి సమాధిలోనే ఉండిపోతే ఈ లోకం ఆయనను మరిచిపోయేది. ఆయన అందరివలె మనుష్యుడే యని లోకము తలంచేది. అయితే యేసు భిన్నమైనవాడు. ఆయన దేవుని కుమారుడు. తాను చెప్పినట్లే ఆయన సమాధి నుండి తిరిగి లేచారు (మత్తయి 28). ఆయన పునరుత్థానము వలన రక్షణ కలిగినది. అందరూ తిరిగి లేపబడుదురనే నిర్ధారణ కలిగినది. నిత్యజీవ నిరీక్షణ కలిగినది. ప్రభువుయొక్క పునరుత్థానమును గూర్చిన కొన్ని లేఖనములను ఇప్పుడు చూచుకొందాము. "యేసుక్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానముగాను మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడు గాను ప్రభావముతో నిరూపింపబడెను" (రోమా 1:7). "ఏవిధము చేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని ఆయన మరణ విషయములో సమానానుభవము గలవాడనై ఆయనను ఆయన పునరుత్థాన బలమును యెరుగు నిమిత్తము ఆయన శ్రమలలో పాలివాడనగుట ఎట్టిదో యెరుగు నిమిత్తము సమస్తమును నష్టపరుచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను" (ఫిలిప్పీ 3:10).

"మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రి యగు దేవుడు స్తుతింపబడును గాక మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలిగెను" (1 పేతురు 1:3). "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది. అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మన స్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు 3:21).

మనము క్రీస్తుతో కూడా చనిపోయిన యెడల మృతులలోనుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు మరణమునకు ఇకను ఆయన మీద ప్రభుత్వము లేదనియు ఎరిగి ఆయనతో కూడా జీవించుచున్నాము (రోమా 6:9). “తాను మృతులకును సజీవులకును ప్రభువై యుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రతికెను” (రోమా 14:9).

క్రీస్తు చనిపోయి సమాధి చేయబడి తిరిగి లేచినందున ఆయన మన ప్రభువును రక్షకుడై ఉన్నారు. దేవుని కుడిపార్శ్వమునుండి ఆయన ఇప్పుడు పాలించుచున్నారు. మరలా వత్తునని ఆయన వాగ్ధానం చేశారు (యోహాను 14:1-3).

క్రీస్తు యొక్క మరణములో ఆయన రక్తము చిందింపబడెను. తత్ఫలితముగా మానవులు పాపక్షమాపణ పొందగలుగుచున్నారు (మత్తయి 26:28, ఎఫెసీ 1:7). ఒకడు క్రీస్తు సువార్త వాస్తవములకు లోబడుట ద్వారా అనగా బాప్తిస్మము పొందుట ద్వారా ఒకడు క్రీస్తు రక్తము దరికి చేరుకొనును. అతని పాపములు క్షమింపబడును. (అపో.కా. 2:38; 22:16). తదుపరి పాఠములో యిది ఎట్లు సంభవించునో వివరముగా తెలుసుకొందుము.

యేసుప్రభు మృతులలో నుండి పునరుత్థానుడై నందున ఇప్పుడు ఆయన సజీవుడైయున్నాడు. ఆయనకు విధేయులైన మనమందరము ఆయనతో కూడా జీవించుచూ యేలుచున్నాము. ఆయన రాజ్యము నిత్యము నిలుచును.

# ఆత్మానుసారమైన పరుగు పందెము కొరకు కొన్ని మార్గదర్శకాలు

అపొస్తులుడైన పౌలు, హెబ్రీ పత్రిక రచయిత, ఆత్మీయ ప్రయాణ మును ఒక పందెముగా అభివర్ధిస్తు న్నారు.

"ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించి యున్నందున మనము కూడ ప్రతీ భారమును, సుళువుగా చెక్కులు పెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వా సమునకు కర్తయు దానిని కొనసాగిం చువాడునైన యేసువైపు చూచుచు మన యెదుట ఉంచబడిన పందె ములో ఓపికతో పరుగెత్తుదుము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు" (హెబ్రీ 12:1-3).

ఈ గ్రంథకర్త హేబెలు నుండి ఈ పుస్తకము 11వ అధ్యాయము వరకు ఉన్న "విశ్వాసవీరుల" పట్టికను ఇచ్చారు. నాలుగు వేల సంవత్సర ముల చరిత్రను ఆయన నలుబై వచనాలలో పొందుపరిచాడు. ఈ వ్యక్తులు మనకు మాదిరిని ఏర్పరి చారు.

కొరింథులో నున్న సంఘానికి పౌలు వ్రాస్తున్నాడు. పందెపు రంగ మందు పరుగెత్తు వారందరు పరు గెత్తుదురు గాని యొక్కడే బహుమా నము పొందునని మీకు తెలియదా? అటువలె మీరు బహుమానము పొందునట్లుగా పరుగెత్తుడి. మరియు పందెము నందు పోరాడు ప్రతీవాడు అన్ని విషయములయందు మిత ముగా ఉండును. వారు క్షయమగు కిరీటము పొందుటకును, మనమైతే అక్షయమగు కిరీటము పొందుట కును మితముగా ఉన్నాము. కాబట్టి

నేను గురిచూడని వానివలె పరుగెత్తు వాడను కాను. గాలిని కొట్టినట్టు నేను పోరాడుట లేదు గాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత, నేనే భ్రష్టుడనై పోదునేమో అని, నా శరీరమును నలుగగొట్టి దానిని లోబరుచుకొనుచున్నాను. (1 కొరింథీ 9:24-27) మన శరీరమును మనము లోబరచుకొనాలి.

అపొస్తలుడైన పౌలు తిమోతికి ఇలా వ్రాస్తున్నాడు. "మరియు జెట్టియైనవాడు పోరాడునప్పుడు నియమ ప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు (2 తిమోతి 2:5). క్రైస్తవులకున్న నియమ నిబంధనలు మన ప్రభువైన యేసుక్రీస్తు, ఆయన అపొస్తలులు ఇచ్చిన ఆజ్ఞలు (మత్తయి 28:18-20) లేదా క్రొత్త నిబంధనలో వ్రాయబడిన ఆజ్ఞలు. యాకోబు దానిని స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమము" (Perfect Law of Liberty) (యాకోబు 1:25) అంటున్నాడు. పౌలు కొరింథులకు "సంపూర్ణమైన" అని "సత్యము" అని అంటున్నాడు. మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి, సత్యమునకు విధేయులు కాకుండా మిమ్మును ఎవడు అడ్డగించెను? (గలతీ 5:7) పందెములో నవోదు కావలెనంటే మనము మార్కు 16:16కు విధేయులం కావాలి, మొదటి శతాబ్దపు ఆది క్రైస్తవులు ఏర్పరచిన నియమాలు పాటించాలి. "వీరు అపొస్తులుల బోధయందును సహవాసము నందును... ఎడతెగక యుండిరి" (అపొ. కా. 2:42). (1యోహాను 1:7; హెబ్రీ 10:25) రొట్టె విరుచుట యందు (1 కొరింథీ 11:23) (అపొ.కా. 20:7) మరియు ప్రార్థన యందు (1 థెస్స 5:17) (అపొ.కా. 2:42).

క్రీడాకారుడు తన శరీరం బలంగా ఉండడానికి మంచి ఆహారం తీసుకోవాలి. "నేను జీవాహారమును" అని యేసుప్రభువు వారితో అన్నారు. "నాయొద్దకు వచ్చువాడు ఏ మాత్రమును ఆకలిగొనడు, నా యందు విశ్వాసముంచువాడు ఎన్నడును దప్పిగొనడు'' (యోహాను 6:35,48)

మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని, దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును" అని ఆయన సాతానుతో అన్నారు(మత్తయి 4:4).

క్రమమైన అభ్యాసముద్వారా క్రీడా కారుడు తనను తాను సమర్థవం తంగా ఉంచుకొనవలెను. "శరీర సం బంధమైన సాధకము కొంచెము మట్టుకే ప్రయోజనకరమవును గాని దైవభక్తి యిప్పటి జీవము విషయము లోను రాబోవు జీవము విషయము లోను వాగ్దానముతో కూడిన దైనం దున అది అన్ని విషయములలో ప్రయోజనకరమవును" (1 తిమోతి 4:8).

ప్రతి భారమును, సుళువుగా చిక్కులు పెట్టు పాపమును విడువకుండ ఒక క్రైస్తవుడు ఆత్మీయ పోరాటంలో పరు గెత్తలేడు (హెబ్రీ 12:1).

అపొ.పౌలు సుళువుగా చిక్కులు పెట్టు పాపముల పట్టీని (ఎఫెసీ 4:25 నుండి ఇచ్చాడు 5:7 కూడా) కొలస్సీ 3:5-10; యాకోబు 4:11; 1 యోహాను 1:7)

మన ప్రభువైన యేసుక్రీస్తువలె మన ఆధ్యాత్మిక పందెమును ఓపికతో చేయవలెనని ఈ గ్రంథకర్త క్రైస్తవు లను ప్రోత్సహిస్తున్నాడు. "విశ్వాసము నకు కర్తయు, దానిని కొనసాగించు వాడైన యేసు వైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానము నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాస నము యొక్క కుడి పార్శ్వమున ఆసీ నుడై యున్నాడు" (హెబ్రీ 12:2, 10:34-36, యాకోబు 5:7, ఫిలిప్పీ 3:20, 2 తిమోతి 3:8).

"నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్య మునకు పాత్రుడు కాడు" (లూకా 9:62) అని యేసుప్రభువు అన్నారు (హెబ్రీ 10:38).

సహోదరులారా! నేనిదివరకే పట్టు

కొని యున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను. వెనుక ఉన్నవి మరచి ముందున్నవాటి కొరకై వేగిరపడుచు, క్రీస్తు యేసు నందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొందవలె నని, గురి యొద్దకే పరుగెత్తుచు న్నాను" (ఫిలిప్పీ 3:13,14) తన చివరి దినాలలో పౌలు, తిమోతికి ఇలా వ్రాస్తున్నాడు – "మంచి పోరా టము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడు కొంటిని, ఇక మీదట నా కొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది. ఆ దిన మందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును". (2 తిమోతి 4:7,8).

ప్రతి భారమును సుళువుగా చిక్కులు పెట్టు పాపమును విడిచి పెట్టి మన రక్షకుడు, మన మాదిరి, మన మార్గదర్శకుడునైన యేసు వైపు చూచుచు మన పందెములో పరుగెత్తు దము.

**- కబిత గూటం**

# పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా పాపము
# (Sin against the Holy Spirit)

- Paul Simon

"కాబట్టి నేను మీతో చెప్పున దేమనగా – మనుషులు చేయు ప్రతి పాపమును దూషణయు వారికి క్షమింపబడును గాని ఆత్మవిషయ మైన దూషణకు పాపక్షమాపణ లేదు. మనుష్య కుమారునికి విరోధముగా మాటలాడువానికి పాపక్షమాపణ కలదుగాని పరిశుద్ధాత్ముడుకి విరోధ ముగా మాటలాడువానికి ఈ యుగ మందైనను రాబోవు యుగమందై నను పాపక్షమాపణ లేదు" (మత్తయి 12:31–32; మార్కు 3:28–29; లూకా 12:10).

**క్షమింపబడరాని పాపము యే మిటి?** పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడుట పరిశుద్ధాత్ముని సాక్ష్య మును నిరాకరించుటయే. అవిశ్వా సము వలన పాక్షికముగా గాని, సం పూర్తిగా గాని, ఉదా: సీనతవలన గాని పరిశుద్ధాత్ముని వర్తమానమును ఒకడు మరణించు వరకు నిరాక రించుటయే.

దేవుడు ఆదాము హవ్వలతో నేరుగా మాటలాడారు. వారికి ఆయన తన చిత్తము తెలియజేసారు. (ఆది.కా. 3:1–15). పాపము చేసి దేవుని చట్టాన్ని ఉల్లంఘించారు. గనుక వారిని పాపమునుండి రక్షించే వేరొక చట్ట విధానాన్ని ఆయన వారి కను గ్రహించారు. ఏలయనగా పాపి యైన మానవుడు దేవుని ముఖమును చూడలేడు. తదుపరి దేవుడు ప్రవక్త లను పంపించి తన చిత్తాన్ని వారికి తెలియజేసారు. "నేను నా కుమారుని పంపించెదను. వారు తప్పక ఆయన మాటలను విందురు" అని దేవుడు తలంచారు గాని వారాయనను నిరాకరించి ఆయనను సిలువ వేసి చంపారు. గనుక దేవుడు పరిశుద్ధా త్మను పంపి లిఖితపూర్వకము క్రొత్త నిబంధనను అనుగ్రహించారు. దాని ద్వారా ప్రజలు రక్షింపబడునట్లు

పరిశుద్ధాత్మ ప్రేరణచే అది లిఖింప జేయబడినది. ఈ లిఖితపూర్వక ఆత్మ లేదా చట్టమును మరణము సంభ వించునంతవరకు మనము నిరాకరిం చిన యెడల, మనము క్షమార్హము కాని పాపము చేసిన వారమగు దుము. అంతయును నిరాకరించిన వారమగుదుము. 'మనము పతన మును గూర్చి అనుభవ జ్ఞానము పొం దిన తరువాత బుద్ధి పూర్వకముగా పాపము చేసిన యెడల పాపముకు బలియిక ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురు చూచు టయు విరోధులను దహించబోవు తీక్షణమైన అగ్నియు ఇకను ఉం డును" (హెబ్రీ 10:26).

మనము బుద్ధి పూర్వకముగా పాపము చేసిన యెడల అట్టి పాపము నకు క్షమాపణ యుండదు అని కొందరు తలంతురు. మరి కొందరు యేసు చేసిన అద్భుతములు అప వాది శక్తి వలన చేసాడని చెబితే అట్టి పాపముకు క్షమాపణ యుండదు అని కొందరు తలంచుదురు. యేసు అద్భు తములు చేయు సరికి పరిశుద్ధాత్ముడు ఇంకను భూమిపైకి రాలేదు, తన పనిని ప్రారంభించలేదు. ఈ ప్రజలు క్షమాపణ నొందని పాపము చేసారని యేసు చెప్పలేదు గాని మీరు నా సాక్ష్యమును నిరాకరించిన యెడల మీకు మరొక తరుణముండదు అని చెప్పారు. నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు టకు పరిశుద్ధాత్ముడు త్వరలో రాబోవు చున్నాడు. మీరాయనను నిరాకరిం చిన యెడల మీకిక తరుణముండదు.

నరహత్య క్షమింపబడరాని పాపము అని కొందరు తలంచెదరు. గాని పెంతెకొస్తు దినమున క్రీస్తును చంపిన 3000మంది రక్షించబడ్డారు. ప్రభువు వారిని తన సంఘముతో చేర్చు కొన్నారు. (అపో.కా. 2:47).

నీవు క్రొత్త నిబంధనను నిరాక రించినప్పుడు పరిశుద్ధాత్మ వాక్య మును నిరాకరించుచున్నావు (యోహాను 14:26; 15:26,27; 16:7-14). యోహాను అదే పాపమును గూర్చి ఇట్లు చెప్పుచున్నాడు : "తన సహో దరుడు మరణకరము కాని పాపము చేయగా ఎవడైనను చూచిన యెడల

అతడు వేడుకొనును; అతని బట్టి దేవుడు మరణకరము కాని పాపము చేసిన వారికి జీవము దయచేయును. మరణకరమైన పాపము కలదు. అట్టిదాని గూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుటలేదు" (1 యోహాను 5:16).

క్షమింపరాని పాపమొకటి కలదని యేసు చెప్పెను. అదే యిది అని యోహాను చెప్పుచున్నాడు. మరణ కరమైన పాపము అనగా మరణము సంభవించునంత వరకు పాపము చేయుడి. అతనిలో మారుమనస్సు యేమీ లేదు గనుక అతనికి క్షమాపణ లేదు. మరణించిన తరువాత మారు మనస్సు పొందలేడు గనుక వానికి ఈ లోకములోను, రాబోవు లోకము లోను క్షమాపణ లేదు.

మనము మారుమనస్సు పొంది క్షమాపణను వేడుకొనిన యెడల దేవుడు ఏ పాపమునైనను క్షమిం చును. "అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలు గులో నడిచిన యెడల అన్యోన్య సహ వాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మన లను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:7). దేవుని వాక్యమునకు విధేయత చూపించు పాపమును క్రీస్తు రక్తము శుద్ధి చేయును.

ఒకడు మారుమనస్సు పొందలే నంతగా పాపములో జీవించుచుండ వచ్చును. "ఒకసారి వెలిగింపబడి పర లోక సంబంధమైన వరమును రుచి చూచి పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దివ్య వాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావ మును అనుభవించిన తరువాత తప్పిపోయిన వారు తమ విషయ ములో దేవుని కుమారుని మరల సిలువ వేయుచు బాహాటముగా ఆయనను అవమాన పరచుచున్నారు గనుక మారు మనస్సు పొందునట్లు అట్టివారిని మరల నూతనపరచుట అసాధ్యము" (హెబ్రీ 6:5,6). ఒకడు దేవుని వాక్యమును నిరాకరించు నప్పుడెల్లా తన హృదయమును కఠిన

పరచుకొనును (2 థెస్స 2:8-12). నీవు పరిశుద్ధాత్మ ఆజ్ఞలకు లోబడుటకు నిరాకరించుట ద్వారా క్షమింపబడ రాని పాపము చేయుదువు. నీవు సువార్తకు లోబడకుండా, క్రైస్తవుడవు కాకుండా మరణించిన యెడల క్షమింపబడని పాపములతోనే మరణింతువు. పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా క్షమింపరాని పాపము చేసినవాడవు.

**- పాల్ సైమన్**

# భూమి మీద ఏడు గొప్ప సంగతులు
# (Seven Great Things on Earth)

**- Wilkin Tom Oneal**

**నీ ఆత్మ :** ఈ లోకంలో అతి ప్రశస్తమైనది. మానవుని అమర్త్యమైన ఆత్మ దేవుని గొప్ప బహుమానము (ప్రసం. 12:7; అపొ.కా. 17:28; హెబ్రీ 1:29). అది నిత్యము వుండునది (ప్రకటన 6:9); మత్తయి 10:28). దాని కొరకు నీవేమి ఇయ్యగలవు? (మత్తయి 16:26). ఈ లోకము అంతటి కంటె విలువైనది అది. క్రీస్తు దాని కొరకు చనిపోయారు (యాకో. 1:21; 5:20).

**పాపము:** ఈ లోకంలో అది అత్యంత ఘోరమైనది. పాపము అంతా దుష్టత్వమే. దుష్టత్వము అంతా పాపమే. అది దేవుని నుండి మనలను వేరు చేయును (యెషయా 59:1,2; ఆది.కా. 3:1). ఈ లోకములో యున్న దుఃఖానికి, వేదనకు అంతా

మూలము అదే. మరణమునకు మూల కారణం అదియే. నీ పాపము నిన్ను పట్టు కొనును. గనుక జాగ్రత్త. తప్పించుకొనలేవు (సంఖ్యా 32:33).

**సువార్త :** పాపము నుండి రక్షించే దేవుని గొప్పశక్తి అది (రోమా 1:16). అది రక్షించును, ఉత్తేజపరచును, చక్కగా నడిపించును, నరకమునుండి ఆత్మను రక్షించును (1 కొరింథీ 15:1–4; హెబ్రీ 6:4–6).

**ప్రేమ :** ఈ లోకములో యున్న అత్యంత ప్రభావము గలది. ఈ లోకమును మార్చగల గొప్పశక్తి దానికున్నది. మానవుని మార్చి మంచి మనుష్యునిగా చేయునది అదియే. ప్రేమలేని వాడు పశువే. (యోహాను 3:16; 1 కొరింథీ 13:1–13; 1 యోహాను 4:8,18; కొలస్స 3:14).

**క్రీస్తు యొక్క రక్తము :** పాపము యొక్క గొప్ప విరుగుడు. క్రీస్తు రక్తము లేకుండా మానవునికి రక్షణలేదు. మన ఆత్మలకున్న ఘోర వ్యాధిని నయము చేయునట్టిది క్రీస్తు రక్తము మాత్రమే. (1 యోహాను 1:7; హెబ్రీ 9:12–14; రోమా 5:8–9).

**ప్రభు రాత్రి భోజనము :** ఈ లోకమున వేయబడిన గొప్ప స్మారక చిహ్నము. అది ప్రభువు యొక్క రెండవ రాకడను మొదటి రాకడతో అది కలుపుచున్నది. ప్రతి ఆది వారము ఈ రెంటినీ అది మనతో కలుపుచు జ్ఞాపకము చేయుచున్నది. (మత్తయి 26:26–28; 1 కొరింథీ 10:16; 11:20–34; అపొ.కా. 20:7; హెబ్రీ 10:25).

**క్రీస్తు సంఘము :** ఈ లోకములో యున్న గొప్పసంస్థ అది. దానిలో సభ్యుడవగుటయే నీ ముఖ్య ధ్యేయము కావాలి. అది క్రీస్తుచే స్థాపించబడినది. రక్షింపబడిన వారే దానిలో యుంటారు. దానికి బయటయుంటే, నిత్య నాశనమే (మత్తయి 16:16; ఎఫెసీ5:23–27; అపొ.కా. 20:28).

**- టామ్ ఓనీల్**